teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

## కేంద్ర బడ్జెట్లో రక్షణ రంగానికి భారీ కేటాయింపులు



రూ. 7.8 లక్షల కోట్లతో బలోపేతం
కొత్త ఆయుధాల కొనుగోలుకు రూ. 2.19 లక్షల కోట్లు
గతంతో పోలిస్తే 15శాతం నిధుల పెంపు
జీడీపీలో 11 శాతానికి చేరిన డిఫెన్స్ బడ్జెట్

05

ములుగు | సంపుటి : 04 | సంచిక : 211 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 2 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.



## కేంద్ర బడ్జెట్‌పై డిప్యూటీ సీఎం భట్టి నిప్పులు

తెలంగాణ పట్ల కేంద్రానిది మొండివైఖరి
హైదరాబాద్‌ను విస్మరించడం దారుణం
ఫార్మా, ఎలక్ట్రానిక్స్ రంగాలకు మొండిచెయ్యి
సెమీకండక్టర్ పరిశ్రమల కేటాయింపులో అన్యాయం
రాష్ట్రాల ద్రవ్యలోటుపై ద్వంద్వ నీతి
పార్లమెంట్‌లో నిలదీస్తాం
ప్రయోజనాల కోసం పార్టీలకు అతీతంగా పోరాడాలి

.. వివరాలు 2లో

## తెలంగాణకు వరుసగా 12వ ఏడాది గుండుసున్నా

కేంద్ర బడ్జెట్‌పై కల్వకుంట్ల కవిత ధ్వజం
విభజన హామీలు అటకెక్కించారు
కో-ఆపరేటివ్ ఫెడరలిజం అంటే ఇదేనా..?
8 మంది ఎంపీలను ఇస్తే ఇచ్చేది మొండిచేయా..?
ఐఐఎం, నవోదయ విద్యాలయాలూ లేవు..

.. వివరాలు 2లో






# ₹53.47 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్

## 2026-27 ఆర్థిక స్వరూపాన్ని ఆవిష్కరించిన నిర్మలమ్మ

- ఆదాయం రూ. 35.33 లక్షల కోట్లు
- వ్యయం కూడా అదే స్థాయి
- ఆదాయంలో ఆదాయపు పన్నే టాప్
- వ్యయంలో రాష్ట్రాల వాటానే అత్యధికం
- ద్రవ్య లోటు రూ. 16.95 లక్షల కోట్లు
- మౌలిక వసతులు, రక్షణ రంగానికి భారీ కేటాయింపులు




2

# మేడారం జాతరపై దుష్ప్రచారం

- "ఆదివాసి బిడ్డను.. పారిపోయే రకం కాదు"
- ఆదివాసీ అస్తిత్వమే నా జీవన శైలి
- శాశ్వత నిర్మాణాలతోనే సాధ్యమైన భారీ రద్దీ
- కుట్రలకు భయపడను మంత్రి సీతక్క ధీటుగా స్పందన
- ట్రాఫిక్ ఇబ్బందులపై పారదర్శక వివరణ
- వీఐపీల తాకిడి వల్లే అసౌకర్యం.. భక్తులకు చింతన



మేడారం, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): ప్రపంచ ప్రసిద్ధ మేడారం సమ్మక్క--సారలమ్మ మహాజాతర సందర్భంగా తనపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. మనసా.. వాచా... కర్మణా చిత్తశుద్ధితో ఆదివాసీల అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం పరితపించే ఆదివాసి బిడ్డను తాను అని పేర్కొన్నారు. తాను పారిపోయే

మిగతా 2 లో



## పాక్ సంతతి వ్యక్తికి హైకోర్టులో చుక్కెదురు

ఆధార్, ఓటర్ కార్డు ఉంటే పౌరులవ్వలేరు
చట్టం తన పని తాను చేస్తోంది: ధర్మాసనం స్పష్టీకరణ
పౌరసత్వానికి పాస్‌పోర్ట్, వీసా స్థితిగతులే కీలకం
పిటిషనర్ వాదనలు తోసిపుచ్చిన కోర్టు

05





## తెలంగాణ భవన్ వద్ద ఏబీఎన్ జర్నలిస్ట్‌పై దాడి

- రాజకీయ నేతల తీవ్ర ఆగ్రహం
- మీడియాపై దాడి ప్రజాస్వామ్య విరుద్ధం
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- బీఆర్ఎస్ శ్రేణుల గూండాగిరీని సహించం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక
- రిపోర్టర్‌పై దాడి అమానుషం.. కఠిన చర్యలు తప్పవు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ భవన్ దగ్గరకు కవరేజ్ కోసం వెళ్లిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలకు చెందిన కెమెరా జర్నలిస్ట్ పవన్‌పై ఆదివారం బీఆర్ఎస్ కార్యకర్తలు మూకుమ్మడిగా

మిగతా 2 లో

## ముగిసిన కేసీఆర్ సిట్ విచారణ

- నందినగర్‌లో గులాబీ శ్రేణుల భారీ గర్జన
- జై కేసీఆర్ నినాదాలతో హోరెత్తిన పరిసరాలు
- నేరుగా రంగంలోకి కేటీఆర్, హరీష్ రావు
- నందినగర్‌కు క్యూ కట్టిన ముఖ్య నేతలు
- అభిమానులకు కేసీఆర్ అభివాదం
- విచారణ అనంతరం ఎర్రవల్లికి పయనం

4





## జాప్యం చేస్తే సహించేది లేదు

- యుద్ధ ప్రాతిపదికన సొరంగం పనులు
- ఎన్జీఆర్ఐ సర్వే నివేదిక ఆధారంగా ముందడుగు
- మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల పునరుద్ధరణే లక్ష్యం
- ఎన్డీఎస్ఏ అనుమతులకు ప్రత్యేక కార్యాచరణ
- సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి పకడ్బందీ ప్లాన్
- ఎస్ఎల్‌బీసీ, కాళేశ్వరంపై మంత్రి కీలక సమీక్ష

05

## సిట్ అంటే సిఎం ఇన్‌స్ట్రక్షన్ టీమ్

- హరీష్ రావు ఘాటు ఆరోపణలు
- దర్యాప్తు పేరుతో ప్రతీకార దాడి
- రేవంత్ రెడ్డి అహంకారానికి ఇది పరాకాష్ట
- నోటీసుల వెనుక చట్టం లేదు
- హామీలు నెరవేర్చలేకే కేసీఆర్‌పై కక్షపూరిత రాజకీయాలు



05



## తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత

సీఎం నివాసం ముట్టడికి బీఆర్ఎస్ యత్నం

కేసీఆర్ విచారణకు నిరసనగా రాష్ట్రవ్యాప్త ఆందోళనలు
సీఎం ఇంటి పరిసరాల్లో అడుగడుగునా పహారా
ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తిన పరిసరాలు
అదుపులోకి పలువురు నేతలు, కార్యకర్తలు

5

# రూ. 53.47 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ 2026-27 ఆర్థిక సంవత్సరానికిగాను మొత్తంగా రూ.53,47,315 కోట్ల కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రెవెన్యూ వసూళ్లను రూ.రూ.35,33,150 కోట్లుగా అంచనా వేశారు. మూలధన వసూళ్లలో రూ.18,14,165 కోట్లుగా ఉండబోతున్నట్లు బడ్జెట్లో ప్రకటించారు. బడ్జెట్ 2026-27 సమగ్ర స్వరూపం ఈ విధంగా ఉంది.



### బడ్జెట్ 2025-26 సమగ్ర స్వరూపం

- రెవెన్యూ వసూళ్లు రూ.35,33,150 కోట్లు
- పన్ను వసూళ్లు రూ.28,66,922 కోట్లు
- పన్నేతర వసూళ్లు రూ.6,66,228 కోట్లు
- మూలధన వసూళ్లు రూ.18,14,165 కోట్లు
- రుణాల రికవరీ రూ.38,397 కోట్లు
- ఇతర వసూళ్లు రూ.80,000 కోట్లు
- అప్పులు, ఇతర వసూళ్లు రూ.16,95,768 కోట్లు
- మొత్తం ఆదాయం రూ.53,47,315 కోట్లు
- మొత్తం వ్యయం రూ.53,47,315 కోట్లు
- రెవెన్యూ ఖాతా రూ.41,25,494 కోట్లు
- వడ్డీ చెల్లింపులు రూ.14,03,972 కోట్లు
- మూలధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు రూ.4,92,702 కోట్లు
- మూలధన ఖాతా రూ.12,21,821 కోట్లు
- వాస్తవ మూలధన వ్యయం రూ.17,14,523 కోట్లు
- రెవెన్యూ లోటు రూ.5,92,344 కోట్లు
- నికర రెవెన్యూ లోటు రూ.99,642 కోట్లు
- ద్రవ్య లోటు రూ.16,95,768 కోట్లు
- ప్రాథమిక లోటు రూ.2,91,796 కోట్లు

### రూపాయి రాక

- ఇన్‌కమ్ ట్యాక్స్ 21 పైసలు
- ఎక్సైజ్ డ్యూటీ 6 పైసలు
- అప్పులు, ఆస్తులు 24 పైసలు
- పన్నేతర ఆదాయం 10 పైసలు
- మూలధన రశీదులు 2 పైసలు
- కస్టమ్స్ ఆదాయం 4 పైసలు
- కార్పొరేషన్ ట్యాక్స్ 18 పైసలు
- జీఎస్టీ, ఇతర పన్నులు 15 పైసలు

### రూపాయి పోక

- పెన్షన్లు 2 పైసలు
- వడ్డీ చెల్లింపులు 20 పైసలు
- కేంద్ర పథకాలు 17 పైసలు
- ప్రధాన సబ్సిడీలు 6 పైసలు
- డిఫెన్స్ 11 పైసలు
- రాష్ట్రాలకు తిరిగి చెల్లించే ట్యాక్సులు 22 పైసలు
- ఫైనాన్స్ కమిషన్‌కు చెల్లింపులు 7 పైసలు
- కేంద్ర ప్రాయోజిక పథకాలు 8 పైసలు
- ఇతర కేంద్ర ప్రాయోజిత పథకాలు, ఖర్చులు 7 పైసలు

# తెలంగాణ భవన్ వద్ద ఏబీఎన్ జర్నలిస్ట్‌పై దాడి

మొదటి పేజీ తరువాయి

దాడికి పాల్పడ్డారు. ఈ దాడిని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు కేంద్ర మంత్రులు వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు.







### దాడి మంచి సంప్రదాయం కాదు: కిషన్‌రెడ్డి

మీడియా ప్రతినిధిపై దాడి మంచి సంప్రదాయం కాదని తెలిపారు. దాడి చేసిన వారిని గుర్తించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అందరూ దీన్ని ఖండించాలని కోరారు. బాధ్యతగల రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గతంలో మీరు పదేళ్లు ప్రభుత్వంలో ఉన్నారని ఇది మంచి సంస్కృతి కాదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

### బీఆర్ఎస్ గూండాల తీరు బాధకరం: బండి సంజయ్

తెలంగాణ భవన్ వద్ద ఏబీఎన్ సిబ్బందిపై బీఆర్ఎస్ కార్యాకర్తల దాడి అమానుషమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కవరేజ్ నిమిత్తం వెళ్లిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలకు చెందిన కెమెరా జర్నలిస్ట్ పవన్‌పై బీఆర్ఎస్ గూండాల తీరు బాధకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియాది కీలక పాత్ర అని ఉద్ఘాటించారు. ప్రజల కోసం పనిచేసే నాలుగవ స్తంభంపై బీఆర్ఎస్ దాడులు చేస్తామంటే చూస్తూ ఉరుకోమని బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు.

### దాడి అమానుషం: మంత్రి తుమ్మల

తెలంగాణ భవన్ వద్ద ఏబీఎన్ సిబ్బందిపై బీఆర్ఎస్ కార్యకర్తల దాడి అమానుషమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. కవరేజ్ నిమిత్తం వెళ్లిన ఏబీఎన్ సిబ్బందిపై బీఆర్ఎస్ గూండాల తీరు బాధాకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియాది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. ప్రజల కోసం పనిచేసే నాలుగవ స్తంభంపై బీఆర్ఎస్ దాడులు చేస్తామంటే చూస్తూ ఉరుకోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు.

# మేడారం జాతరపై దుష్ప్రచారం

మొదటి పేజీ తరువాయి




రకం కాదని, భక్తులు--ప్రజల కోసం పంతం నెగ్గించుకునే రకమని స్పష్టం చేశారు. ఆదివాసి అస్తిత్వం, తల్లుల పట్ల అచంచల భక్తి తన జీవన విధానమని, మేడారం జాతర దిగ్విజయాన్ని జీర్ణించుకోలేక కొందరు చేసే కుట్రలకు భయపడబోనని మంత్రి తెలిపారు.

జాతరను విజయవంతంగా నిర్వహించినట్లే, జాతర అనంతరం చేపట్టాల్సిన పనులన్నీ సమర్థంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. ఐదువేలకు పైగా పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి మేడారం పరిసరాలను పూర్తిగా పరిశుభ్రం చేస్తున్నామని, రేయింబవళ్లు కష్టపడి పనిచేసిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

వీఐపీల అధిక రాకపోకల కారణంగా కొన్ని చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడిన మాట వాస్తవమేనని, ఆ సమయంలో ఆర్టీసీ బస్సులు కూడా చిక్కుకుపోయాయని మంత్రి వివరించారు. అయితే ఘట్టమ్మ దేవాలయం వద్ద ట్రాఫిక్ జామ్ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఘట్టమ్మ దర్శనం అనంతరం సమ్మక్కకు వచ్చే సంప్రదాయం దృష్టిలో ఉంచుకుని అక్కడ సజావుగా రాకపోకలు కొనసాగించగలిగామని చెప్పారు. ఈసారి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించగలిగామని తెలిపారు.

భక్తితో పాటు బాధ్యత, సంయమనం పాటిస్తూ దర్శనాలకు రావాలన్న ప్రభుత్వ విజ్ఞప్తి ఫలించిందని, అందుకే జాతర బ్రహ్మాండంగా సాగిందని మంత్రి పేర్కొన్నారు. సమ్మక్క --సారలమ్మలతో తమకు భావోద్వేగ బంధం ఉందని, అందుకే ప్రతి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించామని చెప్పారు. గుడి నిర్మాణ బాధ్యతను ప్రభుత్వం భుజాన వేసుకుందని, జాతరకు ముందే శాశ్వత నిర్మాణ పనులు పూర్తి కావడం వల్లే భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిందని తెలిపారు. గతంలో జాతరకు ముందు రోజుకు ఒకటి--రెండు లక్షల మంది మాత్రమే వచ్చేవారని, కొత్త గుడి నిర్మాణం అనంతరం ఒక్క రోజులోనే ఎనిమిది లక్షల మంది వరకు భక్తులు తరలివచ్చారని చెప్పారు. తాత్కాలిక ఏర్పాట్లకు బదులు శాశ్వత ఏర్పాట్లు చేయడం వల్లే ఈ రద్దీ సాధ్యమైందని వివరించారు. త్రాగునీరు, టాయిలెట్లు ముందస్తుగానే సిద్ధం చేశామని తెలిపారు. సమ్మక్కను సకాలంలో గద్దెలపైకి తీసుకురావడంలో పూజారులు సహకరించారని కృతజ్ఞతలు తెలిపారు. కొంతమంది కొత్త పోలీస్ సిబ్బంది పూజారులను గుర్తించలేక పొరపాటు జరిగిందని, అది ఉద్దేశపూర్వకమైంది కాదని స్పష్టం చేశారు. క్యాబినెట్ ఒకరోజు మేడారంలోనే ఉండి నిర్ణయాలు తీసుకోవడం చరిత్రాత్మకమని మంత్రి పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శుక్రవారం వీఐపీ తాకిడి ఎక్కువగా ఉండటంతో కొందరు వీఐపీలు 30 నుంచి 40 వాహనాలతో రావడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడిందని, ఆ సమయంలో కూడా రాజకీయాలు చేయడానికి కొందరు ప్రయత్నించారని విమర్శించారు. అయినా సాధారణ భక్తులు పూర్తి స్థాయిలో సహకరించడంతో పసర దారిలో ట్రాఫిక్ జామ్ లేకుండా నిర్వహించగలిగామని చెప్పారు. భక్తులు సజావుగా దర్శనాలు చేసుకుని ఆనందంతో తిరిగివెళ్లారని, కొంతమంది భక్తులకు కలిగిన అసౌకర్యానికి ప్రభుత్వం చింతిస్తున్నదని తెలిపారు. ఈ జాతర అనుభవాల ఆధారంగా వచ్చే జాతరలో ట్రాఫిక్ జామ్ పూర్తిగా లేకుండా మరింత పటిష్ట చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తల్లుల జనప్రవేశం నుంచి వనప్రవేశం వరకు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించామని, ఆ అప్రమత్తత వల్లే కోట్లాది మంది భక్తులు వచ్చినా సజావుగా దర్శనాలు సాధ్యమయ్యాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మేడారం జాతరలో ప్రమాదాలు జరుగుతాయని కొందరు స్వామీజీలు తప్పుడు ప్రచారాలు చేశారని, సమ్మక్క--సారలమ్మలపై ప్రజల్లో పెరుగుతున్న భక్తిని కొందరు తట్టుకోలేకపోతున్నారని ఆమె వ్యాఖ్యానించారు.



# పాక్ సంతతి వ్యక్తికి "హైకోర్టులో చుక్కెదురు"

హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లోని పాక్ సంతతి వ్యక్తికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. లాంగ్ టర్మ్ వీసా (ఎల్‌టీవీ)కు అప్లై చేయాలని పోలీసులు తనను వేధిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలంటూ సయ్యద్ అలీ హుస్సేనీ రజ్వీ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. అధికారుల చర్యలు చట్టపరమైనవేనని తేల్చిచెప్పింది. ఆధార్, ఓటర్ కార్డు ఉంటే భారత పౌరులైపోరని స్పష్టం చేసింది. పిటిషనర్ భారత పౌరుడని నిరూపించే ఆధారాలు లేవని, పౌరసత్వ చట్టం, విదేశీయుల చట్టం ప్రకారం పాస్‌పోర్టు, వీసా స్థితి, సంబంధిత అధికారుల ఉత్తర్వులే కీలకమని హైకోర్టు స్పష్టం చేసింది.

# కేంద్ర బడ్జెట్‌పై డిప్యూటీ సీఎం భట్టి నిప్పులు



హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు చేయకపోవడం దారుణం అని, కేంద్రం తీరు చాలా నిరాశపరిచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ప్రజాభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్రానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని పలు మార్లు కేంద్రాన్ని కోరినా కేటాయింపులు చేయలేదని విమర్శించారు. ఎలక్ట్రానిక్స్ రంగానికి రూ. 47 కోట్లు ఇస్తున్నామని బడ్జెట్‌లో పేర్కొన్నారు. కానీ ఎలక్ట్రానిక్స్ అంటే హైదరాబాద్ అయినా నగరాన్ని విస్మరించారని దుయ్యబట్టారు. హైదరాబాద్ నగరం ఫార్మా రంగారానికి ప్రసిద్ధి అని కోవిడ్ సమయంలో కీలక ఔషధాలను ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ ఎగుమతి చేసిందని గుర్తు చేశారు. ఫార్మా రంగంలోనూ బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యత దక్కలేదన్నారు. క్రీడారంగంలోనూ తెలంగాణకు అన్యాయమే జరిగిందని క్రీడా రంగంపైనా తెలంగాణ చాలా ఫోకస్ పెట్టి క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించామన్నారు. ఆరెంజ్ ఎకానమీలో హైదరాబాద్ సెంట్రిక్, దాన్ని కూడా ముంబైకి తరలించారని విమర్శించారు.

### ప్రజలు అంతా గమనిస్తున్నారు

సెమీ కండక్టర్ల పరిశ్రమలకు తెలంగాణ ఎంతో అనుకూలంగా ఉందని తెలంగాణకు ఈ పరిశ్ర ఒక్కడైనా కేటాయించాలని మోడీని ఎన్నో సార్లు అడిగామన్నారు. ఎన్ని సార్లు అడిగినా సెమీ కండక్టర్ల పరిశ్రమ విషయంలో తెలంగాణకు అన్యాయం చేశారన్నారు. పేరు మార్చి ఉపాధి హామీ పథకాన్ని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. బడ్జెట్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఈ అన్యాయాన్ని పార్లమెంట్ లోప్రశ్నించాలని నిర్ణయించామన్నారు. కాంగ్రెస్ ఎంపీలు ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి మరోసారి విజ్ఞప్తి చేస్తారు. ద్రవ్యలోటు పరిమితిని 4 శాతానికి పెంచాలని విజ్ఞప్తి చేశామన్నారు. ద్రవ్యలోటు పరిమితిని కేంద్రం 4.3 శాతానికి పెంచుకున్నదని రాష్ట్రాలకు మాత్రం ఆ అవకాశం ఇవ్వలేదన్నారు. పార్టీలకు అతీతంగా కేంద్రంపై ఒత్తిడి చేయాలన్నారు. ఎకానమీ పెరగడానికి అవసరమయ్యేవి ఇవ్వలేదని విమర్శించారు.

# తెలంగాణకు వరుసగా 12వ ఏడాది గుండుసున్నా



హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): వరుసగా 12వ ఏడాది కేంద్రంలోని బీజేపీ సర్కారు తెలంగాణకు గుండు సున్నానే దక్కిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఆదివారం కేంద్ర బడ్జెట్ పై ఎక్స్ వేదిక స్పందించారు. పన్నెండేళ్లుగా తెలంగాణను మోసం చేయడం బీజేపీకి అలవాటుగా మారిందన్నారు. కో-ఆపరేటివ్ ఫెడరలిజం అంటూ ప్రధాని మోడీ నిత్యం చెబుతుంటారు కానీ ఆచరణలో మాత్రం పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. విభజన హామీలు సహా తెలంగాణ ప్రాజెక్టులకు రావాల్సిన నిధులన్నింటినీ పెండింగ్‌లో పెట్టారని విచారం వ్యక్తం చేశారు. స్థిరత్వం, క్రమశిక్షణ, వృద్ధి అంటూ నినాదాలు చెప్పే బీజేపీ పెద్దలు ఎందుకు తెలంగాణ విషయంలో వివక్ష చూపుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు.

### 8 మంది ఎంపీలను ఇస్తే

తెలంగాణ నుంచి బీజేపీకి 8 మంది ఎంపీలను ఇస్తే రాష్ట్రానికి మాత్రం గుండుసున్నా ఇచ్చారని మండిపడ్డారు. రాష్ట్రానికి నిధులు రావాల్సిన దానికి బదులు పెండింగ్ ఫైల్స్ వస్తున్నాయన్నారు. 34 వేల 367 కోట్ల తో చేపట్టాల్సిన రీజినల్ రింగ్ రోడ్, హైవేలు, రేడియల్ రోడ్లకు నిధులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మెట్రో ఫేజ్ 2 విస్తరణకు ఇవ్వాల్సిన 50 శాతం నిధులు ఇవ్వలేదన్నారు. కొత్త రైల్వే లైన్స్ కు క్లియరెన్స్ లు ఇవ్వకపోగా, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీని అటకెక్కించారని మండిపడ్డారు. తెలంగాణకు దక్కాల్సిన ఐఐఎం, 16 నవోదయ విద్యాలయాలు, 9 కేంద్రీయ విద్యాలయాలను ఇవ్వడం లేదన్నారు. విభజన చట్టం హామీలైన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా పారిశ్రామిక ప్రోత్సహకాలు ఏమీ ఇవ్వలేదన్నారు. ఇలా చెప్పుకుంటే పోతే తెలంగాణకు బీజేపీ చేసిన అన్యాయాల జాబితా చాంతాడంతా ఉందన్నారు. ప్రధాని మోడీ చెప్పే కో ఆపరేటివ్ ఫెడరలిజం అంటే తెలంగాణ ప్రయోజనాలను కాలరాయమటేనా అని ప్రశ్నించారు.

# హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్ వార్షిక సాంస్కృతిక కార్నివల్




కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధిలోని చంద్రగిరి నగర్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సక్సెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక సాంస్కృతిక కార్నివల్‌కు పాఠశాల చైర్మన్ నవాబ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంలో ఆయన పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. తాను మాట్లాడుతు పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినందించి విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో ఇలాంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. విద్య, క్రీడలు, కళలలో విద్యార్థుల నైపుణ్యాలను ప్రశంసిస్తూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం కలిసే సమన్వయం విద్యార్థుల భవిష్యత్తును ప్రకాశవంతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవ్ రెడ్డి, ఎండీ లాయక్, కొలన్ జీవన్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, గఫ్ఫార్, రహీం ఖాన్,పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయలు, విద్యార్థులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 9 వార్డులకు బిఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు

**ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి**

పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి మొదటి విడతగా 9 వార్డులకు సంబంధించిన భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. పార్టీ బలోపేతం, ప్రజల విశ్వాసం కలిగిన నాయకులకు అవకాశాలు కల్పించే దిశగా ఈ అభ్యర్థుల ఎంపిక జరిగిందని ఆయన తెలిపారు.

**9 మంది అభ్యర్థుల వివరాలు:**

1వ వార్డు -- వెంకటస్వామి దుబాసీ
3వ వార్డు -- పంచగిరి సృజన సుమంత్
4వ వార్డు -- కడారి జ్యోతి
5వ వార్డు -- గౌడుగు రజిత నాగరాజు
6వ వార్డు -- తుమ్మల రాణి రవి
9వ వార్డు -- బండారి కవిత కృష్ణ
10వ వార్డు -- పిట్ట స్వప్న దేవేందర్
12వ వార్డు -- గంట కళావతి వెంకటేశ్వర్లు
17వ వార్డు -- శనిగరం రజిని నవీన్

# మేడారం జాతర సక్సెస్‌లో మంత్రి సీతక్క కీలకపాత్ర

**దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్**



ములుగు, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి గిరిజన కుంభమేళగా గావించిన ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం నందు ఆదివాసి సంప్రదాయాలతో భక్తిశ్రద్ధలతో జనవరి 28 నుండి 31 వరకు జరిగిన సమ్మక్క సారలమ్మ జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖలతో సమన్వయం చేస్తూ దగ్గర నుండి పర్యవేక్షణ చేస్తూ మునుపు ఎన్నడు లేని విధంగా మేడారంను అభివృద్ధి చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా జాతరను విజయవంతం చేసిన మన ఆడబిడ్డ సమ్మక్క సారలమ్మ ప్రతిరూపం మరియు దివ్యాంగుల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్కకి జిల్లా కలెక్టర్ దివాకర్ కి జిల్లా ఎస్పీకి జిల్లా అధికారులకు పత్రికా మిత్రులకు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ములుగు జిల్లా దివ్యాంగుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# పారిపోవడం.. భయపడటం మా సీతక్కకు తెలియదు

**మీ కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు**

**ప్రజలకోసం పంతం నెగించుకునే రకం సీతక్క**

**తప్పుడు ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు చేయడం సరైనది కాదు**



ములుగు, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): కొందరు కావాలనే మంత్రి సీతక్కని బద్నాం చేయాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు, తల్లుల జన ప్రవేశం నుంచి వన ప్రవేశం వరకు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, కోట్లాది మంది భక్తులు వచ్చిన సజావుగా దర్శనాలు జరిగాయి. జాతరలో ప్రమాదాలు జరుగుతాయని కొందరు స్వామీజీలు తప్పుడు ప్రచారాలు చేశారు, సమ్మక్క సారలమ్మలపై ప్రజల్లో పెరుగుతున్న భక్తిని కొందరు తట్టుకోలేకపోతున్నారని అన్నారు. అధిక సంఖ్యలో వీఐపీలు రావడంతో వారి వాహనాలతో కొంచెం ట్రాఫిక్ సమస్య ఏర్పడితే దానిని కూడా రాజకీయంగా వాడుకుంటూ తప్పుడు ప్రచారాలు తప్పుడు ఆరోపణలు చేయడం మంచిది కాదని అన్నారు.

# దళిత వాడలను మోడల్ కాలనీలుగా చేస్తాం

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



పరకాల, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణంలోని దళిత వాడలను మోడల్ కాలనీలుగా అభివృద్ధి చేస్తాం. దళితుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. పరకాల పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్ నందు నిర్వహించిన మాదిగ కుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్ నందు నిర్వహించిన మాదిగ కుల ఆత్మయ సమ్మేళానా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితులు ఎప్పుడూ కాంగ్రెస్ వైపే ఉన్నారని, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. గడిచిన శాసనసభ,పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి తల్లి సోనియా గాంధీ చేసిన కృషి మరువలేనిదని, దళితుల అభ్యున్నతి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అన్ని మౌలిక వసతులతో మోడల్ కాలనీలుగా అభివృద్ధి చేస్తామని,తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ వంటి సౌకర్యాలు పకడ్బందీగా కల్పిస్తామని తెలిపారు.దళితులను నిలువెత్తున మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని, దళిత ముఖ్యమంత్రి చేస్తానని, తెలంగాణ కాపలా కుక్కగా ఉంటానని చెప్పిన కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యి దళితులను మోసం చేశాడన్నారు. కాంగ్రెస్ పాలనలోనే నిజమైన న్యాయం జరుగుతుందని అన్నారు.

# పరకాలకు పూర్వ వైభవాన్ని తీసుకువస్తా

**పట్టణ కేంద్రాన్ని విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తా**

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేద్దాం**

**పద్మశాలి కులస్తుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే**




పరకాల, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణ కేంద్రంలోని పద్మశాలి భవన్ లో పద్మశాలి కులస్తుల ఆత్మీయ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని పద్మశాలి భవన్లో నిర్వహించిన పద్మశాలి కులస్తుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకముందు భక్త మార్కండేయ, కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల శాసనసభ్యులుగా తనను గెలిపించడంలో పద్మశాలి కులస్తులది క్రియాశీలకమైన పాత్ర ఉందని తెలిపారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన పద్మశాలి సోదరులు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే విధమైన సహకారం అందించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ఆయన కోరారు.మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఒక ప్రత్యేకమైన డిపిఆర్ వ్యవస్థతో మంచినీటి వ్యవస్థ, సిసి రోడ్, డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరకాలను విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తామని,ఇందులో భాగంగానే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, టాస్క్ సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# సిట్ నోటీసులు కక్ష రాజకీయాల పరాకాష్ట



**చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే**



పరకాల, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ సాధకుడు కేసీఆర్ కి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో సిట్ నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తూ, ఆదివారం పరకాల నియోజకవర్గం నడికుడ మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తెలంగాణ ప్రజల గుండెచప్పుడు అయిన కేసీఆర్ పై అక్రమ కేసులు, సిట్ నోటీసులతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ సాధన కోసం ఉద్యమించిన నాయకుడిని లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్యంపై నేరుగా దాడి చేయడమేనని ఆయన ఆరోపించారు. పాలనలో రెండేళ్లు గడిచినా ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేని సీఎం అనుముల రేవంత్ రెడ్డి, పాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్షాన్ని అణిచివేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. సిట్ నోటీసులు చట్ట పరమైనవి కావని, పూర్తిగా రాజకీయ ప్రేరణతో కూడినవేనని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేసీఆర్ పై జారీ చేసిన సిట్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కక్ష రాజకీయాలను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ సహించరని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని చల్లా ధర్మారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిట్ నోటీసులకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన



భూపాలపల్లి, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ మరియు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ పెరుగుతున్న ప్రజాదరణను తట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, సిట్ నోటీసులు పూర్తిగా ప్రజల దృష్టిని మళ్లించే కుట్రలో భాగమేనని విమర్శించారు. రాష్ట్రాన్ని సాధించి, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన నాయకుడిపై ఇలాంటి చర్యలు ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ప్రచారం నిర్వహించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రచారానికి రావడం చరిత్రలో లేదు. ఈసారి ఎన్ని ఓట్లు పెట్టిన, ఎన్ని తాయత్తులు కట్టుకున్న ఈసారి మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరడం తథ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా, నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తొర్రూరులో 4.5 కిలోల గంజాయి స్వాధీనం

**ఇద్దరు నిందితుల అరెస్ట్, జైలుకు తరలింపు**



తొర్రూరు, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): అధికారుల ఆదేశాల మేరకు ఎం. శివరామకృష్ణ, SI-II, తొర్రూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఈరోజు (01.02.2026) ఉదయం తొర్రూరు బస్ స్టాండ్‌లో పెట్రోలింగ్ చేస్తుండగా, హైదరాబాద్ బస్సు ప్లాట్‌ఫామ్ నెం.2 వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా, విశాఖపట్నం నుండి హైదరాబాద్‌కు గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్నట్టు తేలింది. విచారణలో మొదటి నిందితుడు గంధం యాకయ్య (26, తండ్రి: రాములు, మాదిగ కులం, రెసిడెంట్: వనపర్తి) మరియు అతని గ్రామానికి చెందిన ఒక జువెనైల్‌తో కలిసి హైదరాబాద్‌లో గంజాయి అలవాటు చేసుకున్నారు. విశాఖపట్నంలో గంజాయి సులభంగా దొరుకుతుందని తెలుసుకొని, మూడుసార్లు అక్కడికి వెళ్లి కొనుక్కుకుని హైదరాబాద్‌లో కొంచెం తాగుకొని మిగతాది అమ్ముకుంటూ వచ్చేవారు. గత రెండు రోజుల క్రితం మళ్లీ విశాఖపట్నం వెళ్లి గంజాయి కొని, రైలు తనిఖీలు ఎక్కువ కాబట్టి బస్సు మార్గం ఎంచుకుని విజయవాడ, ఖమ్మం మీదుగా తొర్రూరు చేరారు. ఉదయం 7:30 గంటలకు తొర్రూరు బస్‌స్టాండ్‌లో పోలీసుల పట్టుబడ్డారు. తొర్రూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి. గణేష్‌లు వీరిని అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు: మొత్తం 4.555 కేజీల గంజాయి (విలువ: రూ. 2,27,500), ఇద్దరి మొబైల్‌ఫోన్లు–2.



# ముగిసిన కేసీఆర్ సిట్ విచారణ

హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం సిట్ విచారణ ముగిసింది. హైదరాబాద్ లోని నందినగర్‌లో ఉన్న నివాసంలో రెండో అంతస్తులోని ఓ గదిలో నాలుగు గంటల 50 నిమిషాలపాటు సిట్ అధికారులు కేసీఆర్‌ను విచారించారు. కేసులో నిందితులుగా ఉన్న వారి స్టేట్మెంట్ ఆధారంగా కేసీఆర్‌ని సిట్ బృందం విచారించింది. సిట్ విచారణ అనంతరం తెలంగాణ భవన్ నుంచి నందినగర్‌కు బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు, కార్యకర్తలు భారీగా నంది నగర్ నివాసానికి చేరుకున్నారు. సిట్ విచారణను నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు నల్ల జెండాలను ప్రదర్శించాయి. ఈ సందర్భంగా కేసీఆర్ ఇంటి నుంచి బయటకు వచ్చారు. అప్పటికే నివాసం వద్దకు తరలి వచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులకు కేసీఆర్ అభివాదం చేసి కాసేపటి తర్వాత ఇంట్లోకి వెళ్లిపోయారు. దీంతో జై కేసీఆర్, జై తెలంగాణ, సీఎం.. సీఎం.. అంటూ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం నందినగర్ నివాసం నుంచి ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కి కేసీఆర్ బయలుదేరారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో "కేసీఆర్‌కు సిట్ షాక్"

కీలక ఆధారాలతో గుచ్చిగుచ్చి ప్రశ్నించిన అధికారులు

నందినగర్ నివాసంలో ఐదు గంటలపాటు విచారణ

స్టేట్‌మెంట్లను రికార్డ్ చేసిన ఐదుగురు సభ్యుల బృందం



హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సిట్ విచారణ ముగిసింది. హైదరాబాద్ లోని నందినగర్ లో ఉన్న నివాసంలో రెండవ అంతస్తులోని ఓ గదిలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు సిట్ విచారణ ప్రారంభమవ్వగా నాలుగు గంటల 50 నిమిషాలపాటు సిట్ అధికారులు కేసీఆర్ ను విచారించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకూ సిట్ అధికారులు సేకరించిన ఆధారాలను కేసీఆర్ ముందు ఉంచి విచారించినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకూ విచారణ చేసినవారి స్టేట్మెంట్ల ఆధారంగా కేసీఆర్ ను సిట్ అధికారులు విచారించారు. ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న ఆ పెద్దాయన మీరేనా? అని సిట్ అధికారులు కేసీఆర్ ను ప్రశ్నించినట్లు సమాచారం. మాధాపూర్ డీసీపీ రీతిరాజ్, ఐపీఎస్ విజయ్ కుమార్, ఐపీఎస్ నారాయణరెడ్డి, అడిషనల్ ఎస్పీలు అరవింద్ కుమార్, కేఎస్ రావు కేసీఆర్ ను ప్రశ్నించారు. ఆయన చెప్పిన విషయాలన్నింటినీ సిట్ అధికారులు రికార్డు చేసుకున్నారు.

# జాతరలో పారిశుధ్య సిబ్బంది సేవలు అనిర్వచనీయం

**మేడారంలో పారిశుధ్య నిర్వహణపై సమీక్ష**

**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**



ములుగు జిల్లా, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): ప్రపంచ ప్రసిద్ధ మేడారం సమ్మక్క--సారలమ్మ మహా జాతర సందర్భంగా చేపట్టిన పారిశుధ్య నిర్వహణపై పంచాయతీరాజ్, శానిటేషన్ శాఖల సిబ్బందితో మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి మేడారంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తులు హాజరైన మహా జాతరను పరిశుభ్రంగా, సురక్షితంగా నిర్వహించడంలో పారిశుధ్య సిబ్బంది కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. జాతర కాలమంతా నిరంతరంగా క్షేత్రస్థాయిలో పనిచేసి, మేడారాన్ని పరిశుభ్రంగా ఉంచినందుకు సిబ్బందికీ ధన్యవాదాలు తెలిపారు. జాతర ముగిసిన తర్వాత కూడా పారిశుధ్య పనులు ఎంతో ముఖ్యమని పేర్కొన్న మంత్రి, మేడారంలో పూర్తిస్థాయిలో పరిశుభ్రత సాధించే వరకు శానిటేషన్ సిబ్బంది విధులు కొనసాగించాలని ఆదేశించారు. మేడారానికి రాకపోకలు సాగించిన రహదారులు, పరిసర ప్రాంతాలు గద్దెల ప్రాంగణాలు, భక్తుల బస ప్రాంతాలు పూర్తిగా శుభ్రపడి, స్వచ్ఛమైన మేడారాన్ని గ్రామస్తులకు అప్పగించే వరకు అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలోనే పనిచేయాలని స్పష్టం చేశారు. అధికారులు సమన్వయంతో పనిచేసి, మేడారాన్ని పూర్తిగా పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. జాతర అనంతరం కూడా అదే బాధ్యతతో పనిచేసి, గ్రామస్తులకు స్వచ్ఛమైన మేడారాన్ని అప్పగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి పి ఓ వెంకయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు జిల్లా, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): ములుగు కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంత వరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ వెల్లడించారు.

# ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంత వరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ వెల్లడించారు.

# నల్గొండలో 48కి 48 స్థానాలు గెలవాల్సిందే

**అభ్యర్థులకు మంత్రి కోమటిరెడ్డి దిశానిర్దేశం**

**బిసిలకు 70 శాతం సీట్లు..**

**రాష్ట్రానికే ఆదర్శంగా నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక**

**అభివృద్ధి బాధ్యత నాది.. ఎన్ని నిధులైనా తెస్తా**

**జూమ్ మీటింగ్‌లో వెంకట్ రెడ్డి భరోసా**



హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో 48 స్థానాలకు 48 స్థానాలు కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులతో మంత్రి కోమటిరెడ్డి జూమ్ మీటింగ్ నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున బీసీలకు 70శాతం సీట్లు కేటాయించామని ఇది రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. మీరు ఎన్నికల్లో గెలిచి రండి అభివృద్ధి నాకు వదిలివేయడంన్నారు. నల్లగొండ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడిగి ఎన్ని నిధులు అయినా తెస్తానని చెప్పారు. ప్రజల దగ్గరికి ఓట్ల కోసం ఎట్లా పోతామో వారి మంచి చెడులో కూడా అంతే భాగస్వామ్యం కావాలని సూచించారు. 30ఏళ్లుగా నా నల్లగొండ ప్రజలకు నేనేంటో తెలుసన్నారు. భవిష్యత్‌లో వేల కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని ప్రతి ఓటరును కలిసి వారికి భరోసా ఇవ్వాలని సూచించారు. అధికార పార్టీ కార్పొరేటర్లు గెలిస్తే నా దగ్గరికి వచ్చి అభివృద్ధి, సంక్షేమ పనులు చేసుకోవచ్చన్నారు.

# కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి "రూ.కోటి ఎక్స్‌గ్రేషియా"

తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం

రిటైర్మెంట్ వరకు పూర్తి వేతనం అందజేత

దుండగుల వెన్ను వణికించేలా కఠిన చర్యలు

ఎక్సైజ్ అధికారులకు ఆయుధాల పరిశీలన

మంత్రి జూపల్లి ప్రకటన





హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): విధి నిర్వహణలో అసువులు బాసిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల జోలికి వచ్చే దుండగుల వెన్ను వణికించేలా అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో సౌమ్య భౌతికకాయానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. సౌమ్య లేని లోటు భర్తీ చేయలేనిదని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సౌమ్య కుటుంబానికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా ఇస్తామని, ఆమె తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని తెలిపారు. అమె సర్వీస్ కాలం అంటే రిటైర్మెంట్ వయసు వరకు వేతనం చెల్లిస్తామని ప్రకటించారు. ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు ఒక్క రోజు వేతనాన్ని అందజేస్తామని నిర్ణయం తీసుకొని, తమ సహచరిని కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయం అని అన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది భద్రత ప్రభుత్వ కర్తవ్యమని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆయుధాలు ఇచ్చే నిర్ణయం తమ ప్రభుత్వ పరిశీలనలో ఉందని, త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల ముఠాల పట్ల మరింత కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి రెండు నిముషాల మౌనం పాటించి, ఘన నివాళులర్పించారు.

# తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత



హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): కేసీఆర్ సిట్ విచారణ నేపథ్యంలో ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిచ్చింది. ఈ క్రమంలో హైదరాబాద్ లో బీఆర్ఎస్ శ్రేణులు నిరసనలు, ఆందోళనలు చేస్తూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. భారీ ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు అక్కడికి చేరుకున్నారు. అక్కడి నుంచి సీఎం రేవంత్ నివాసాన్ని ముట్టడించేందుకు వెళ్తుండగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు ఏ క్షణానైనా సీఎం నివాసాన్ని ముట్టడించే అవకాశం ఉండటంతో సీఎం రేవంత్ నివాసం వద్ద పోలీసులు భద్రత పెంచారు. సీఎం ఇంటికి వెళ్లే మూడు దారుల్లోనూ పోలీసులు అడుగడుగునా కాపు కాస్తున్నారు.

# కేంద్ర బడ్జెట్లో రక్షణ రంగానికి భారీ కేటాయింపులు



న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): దేశ రక్షణకు 2026 కేంద్ర బడ్జెట్‌లో నిధులను పెంచారు. రక్షణ మంత్రిత్వ శాఖ 2026-27కు సంబంధించి రూ. 7.8 లక్షల కోట్లు కేటాయించారు. ఇది గతేడాదితో పోలిస్తే ఏకంగా 15 శాతం ఎక్కువ. ఈ బడ్జెట్‌లో భారత సైన్యం ఆధునీకీకరణ కోసం రూ. 2.19 లక్షల కోట్లు కేటాయించారు. ఇది గతేడాదితో పోలిస్తే ఏకంగా 21.84 శాతం పెరుగుదల. సరిహద్దుల్లో ఎదురవుతున్న సవాళ్లు, సీమాంతర ఉగ్రవాదం, పాకిస్తాన్, చైనాలతో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో డిఫెన్స్ బడ్జెట్‌ను పెంచారు. బడ్జెట్‌లో ముఖ్యమైన కేటాయింపులను పరిశీలిస్తే విమానాలు, ఏరో ఇంజన్ల కోసం రూ. 63,733 కోట్లను కేటాయించారు. రక్షణ సేవల రెవెన్యూ ఖర్చులు అంటే రోజూవారీ నిర్వహణ, ఇంధనం, మందుగుండు సామాగ్రి, మరమ్మతులు, సహాయక సిబ్బంది జీతాలు మొదలైన వాటికి 17.24 శాతం నిధుల్ని పెంచారు. పెన్షన్ల కోసం గతేడా దితో నిధులతో పోలిస్తే 6.53 శాతం పెంచి, రూ. 1.71 లక్షల కోట్లు కేటాయించారు. రక్షణ మూలధన వ్యయంలో 28% పెరుగుదల రూ. 2.31 లక్షల కోట్లకు చేరుకోవడం కీలకమైన అంశం. ఇది అధునాతన ఆయుధ వ్యవస్థలను సంపాదించడానికి ప్రాధాన్య తనిచ్చారు. ఇది దేశీయ రక్షణ తయారీని వేగవంతం చేయడానికి మద్దతునిస్తుంది. రక్షణ బడ్జెట్ మొత్తం జీడీపీలో 11 శాతం ఉంది. ఇది 2025-26లో 8 శాతం మాత్రమే. రక్షణ రంగానికి చెందిన యూనిట్లు విమానాల భాగాల తయారీ కోసం దిగుమతి చేసుకునే ముడి పదార్థాలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని మినహాయించాలని ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఈ భాగాలు ముఖ్యంగా మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ అవస రాల కోసం ఉపయోగించబడుతాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ రంగానికి కేటా యించే నిధులు పెంచాల్సిన అవసరం ఉందని రక్షణ రంగ నిపుణులు భావిస్తున్నారు. బడ్జెట్‌కు ముందు రక్షణ మంత్రిత్వ శాఖ తమ నిధులను కనీసం 20 శాతం పెంపును కోరినట్లు సమాచారం. నివేదికల ప్రకారం, గత 26 ఏళ్లలో భారత రక్షణ వ్యయం ఏకంగా 40 శాతం కన్నా ఎక్కువ పెరిగింది. ఇందులో రక్షణ మూలధన వ్యయం ఎక్కువగా ఉంది.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండుసున్నా

**రాష్ట్రానికి తీరని అన్యాయం**

**పక్క రాష్ట్రాలకు వరాలు, మనకు మొండిచెయ్యి!**

**రేవంత్, బీజేపీ ఎంపీలపై కేటీఆర్ నిప్పులు**

**ఢిల్లీ పర్యటనలు రాహుల్‌కు మూటలు మోయడానికేనా**



హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): కేంద్ర బడ్జెట్ 2026-27లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి కేంద్రం మొండిచెయ్యి చూపించిందని ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు. కేంద్రంతో చీకటి ఒప్పందాలు చేసుకుని, రాష్ట్రం గొంతుకోసిన సీఎం రేవంత్ రెడ్డి, ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లతో పాటు 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు మూకుమ్మడిగా ముక్కు నేలకు రాసి తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ ఘోర వైఫల్యం వల్ల కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు దక్కింది గుండుసున్నా - మిగిలింది మొండిచెయ్యి మాత్రమేనని ఆరోపించారు. 60 సార్లు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టినా ఆరు చిల్లరపైసలు కూడా తేలేని చేతకాని రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం తెలంగాణ దౌర్భాగ్యమన్నారు. బడాభాయ్ తో దోస్తీ చేసి తెలంగాణకు నిధుల వరద పారిస్తానని ప్రగల్భాలు పలికిన ఛోటాభాయ్ మాటలన్నీ బూటకమేనని కేంద్ర బడ్జెట్ సాక్షిగా తేలిపోయిందన్నారు. రేవంత్ చేపట్టిన ఢిల్లీ టూర్లన్నీ రాహుల్ గాంధీకి మూటలు మోసేందుకు, బీఆర్ఎస్ బట్టబయలు చేస్తున్న ముఖ్యమంత్రి స్కాములపై విచారణ జరపకుండా కేంద్ర పెద్దల కాళ్లు పట్టుకునేందుకేనని మరోసారి రుజువైందని పేర్కొన్నారు. రాష్ట్రం నుంచి పేరుకు ఇద్దరు కేంద్రమంత్రులున్నా తెలంగాణ పక్షాన కనీసం గొంతెత్తి అడగకపోవడం వల్లే తెలంగాణకు చిల్లి గవ్వ కూడా కేంద్ర బడ్జెట్ లో దక్కలేదని కేటీఆర్ వాపోయారు. పక్కనున్న ఆంధ్రప్రదేశ్ తోపాటు, ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపిస్తుంటే, కాంగ్రెస్, బీజేపీల నుంచి గెలిచిన చెరో ఎనిమిది మంది ఎంపీలు ఢిల్లీలో ఏం చేస్తున్నట్టు ? మీ సొంత పైరవీల కోసమా మిమల్ని తెలంగాణ ప్రజలు గెలిపించి ఢిల్లీకి పంపించింది ?? అని ప్రశ్నించారు. స్వీయ రాజకీయ అస్థిత్వమైన బీఆర్ఎస్ కు లోక్ సభలో ప్రాతినిథ్యం లేకపోవడంవల్లే రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ లో తీరని అన్యాయం జరిగిందని తెలంగాణ సమాజానికి అర్థమైపోయిందని ఎక్స్ పోస్టులో తెలిపారు.

# జాప్యం చేస్తే సహించేది లేదు



హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): ఎస్-ఎల్‌బీసీ సొరంగం ప్రాజెక్టులో జాప్యం, నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం ప్రాజెక్టు, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ కింద మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల పునరుద్ధరణపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సొరంగం మార్గం పనులను నిరంతరం కొనసాగించి త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించిందని వివరించారు. అర్ధంతరంగా నిలిచిపోయిన పనుల పునరుద్ధరణకు చేపట్టిన హెలి-బోర్న్ సర్వే నివేదిక ప్రభుత్వానికి చేరిందని ఆయన చెప్పారు. మిగిలిన సొరంగ మార్గం పూర్తి చేయడానికి అవసరమైన నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సహకారంతో నిర్వహించిన ఏరియల్ ఎలాక్ట్రో మాగ్నెటిక్ సర్వే నివేదిక ప్రభుత్వానికి చేరిందని చెప్పారు. భౌగోళికంగా ప్రతికూల పరిస్థితులు ఏర్పడితే ముందస్తుగా బందోబస్తు చర్యలు చేపట్టడానికి ఈ సర్వే ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ఆధునిక పరిజ్ఞానం వినియోగించడంతోపాటు శాస్త్రీయ పద్ధతిలో నిరంతరం అధికారుల పర్యవేక్షణలో పనులు కొనసాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు నిర్వహణకు ప్రత్యేకంగా డివిజన్ ఏర్పాటు చేయడంతోపాటు ఆపరేషన్ బృందానికి ప్రత్యేక చీఫ్ ఇంజినీర్‌ను నియమించాలని ఆదేశించారు. అధికారులు రూపొందించిన డిజైన్ ప్రకారం నిర్మాణం కొనసాగేందుకు వీలుగా ప్రభుత్వం ప్రత్యేకంగా నియమించిన చీఫ్ ఇంజినీర్ కు సహకరించేలా ఉండేందుకు స్వతంత్ర పర్యవేక్షణ కన్సల్టెంట్‌ను నియమించాలని సూచించారు. నిరంతరం పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ క్షేత్ర స్థాయిలో భాగస్వామ్యులవుతారని చెప్పారు. అదే సమయంలో సొరంగ మార్గంలో ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ప్రత్యేక జియో టెక్నికల్, జియాలజికల్ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

**కాళేశ్వరం పునరుద్ధరణ పనులు వేగవంతం**

కాళేశ్వరం బ్యారేజ్‌ల పునరుద్ధరణ పనులు వేగవంతం చేయడానికి అవసరమైన సాంకేతిక సంస్థలను, డిజైన్ కన్సల్టెంట్స్ సమన్వయంపై మంత్రి అధికారులకు వివరించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ నిర్వహించే పరీక్షల షెడ్యూల్, ప్రాజెక్ట్ డిజైనర్ల పనితో సమన్వయం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరస్పరం సమన్వయం చేసుకుంటూ పోతే కేంద్ర జల వనరుల సంఘం పరిధిలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నుండి డిజైన్లకు దశలవారిగా అనుమతులు పొందడం సులభతరం అవుతుందని చెప్పారు. ఫిబ్రవరి 16 తరువాత ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీతో సమావేశం నిర్వహించాలని సూచించారు. పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు అవసరమైన అనుమతులు పొంది పనులు వేగవంతం చేయాలని సూచించారు.

# సిట్ అంటే సీఎం ఇన్‌స్ట్రక్షన్ టీమ్



హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): అంటే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ కాదని సిట్ అంటే సీఎం సీఎం ఇన్‌స్ట్రక్షన్ టీమ్ అంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సిట్ విచారణపై మాజీ మంత్రి హరీష్ రావు ఎద్దేవా చేశారు. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌పై నందినగర్ నివాసంలో కేసీఆర్‌ను సిట్ అధికారుల విచారణ కొనసాగుతుంది. ఈ క్రమంలో కేసీఆర్ సిట్ విచారణపై హరీష్ రావు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో సిట్ పేరిట జరుగుతోంది దర్యాప్తు కాదు, ప్రతిపక్ష నేతపై ప్రతీకార దాడి నోటీసుల వెనుక చట్టం లేదు, కేవలం రాజకీయ ప్రతీకారం, రేవంత్ రెడ్డి అహంకారం మాత్రమే ఉంది. సిట్ పేరిట సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలను బహిరంగంగా ఉల్లంఘించారు. నోటీసులు ఇవ్వడంలో కనీస చట్టపరమైన విధానాలే పాటించలేదు.

కేసీఆర్ ఎక్కడ ఉంటున్నారో ఈ రాష్ట్రానికి తెలియదా? ఇంటలిజెన్స్ వ్యవస్థ మొత్తం ఎర్రవెల్లి చుట్టే ఉన్నా నందినగర్ గోడలకు నోటీసులు అంటించడం మీ చౌక బారు రాజకీయానికి నిదర్శనం. పదేళ్లు రాష్ట్రాన్ని నడిపిన ముఖ్యమంత్రికి ఇదేనా కాంగ్రెస్ పాలన ఇచ్చే మర్యాదా? ప్రజలు ఎన్నుకున్న ప్రతిపక్ష నేతపై రేవంత్ ప్రభుత్వం వ్యవహరించి తీరు ప్రజాస్వామ్యానికి అవమానకరం. పాలన చేతకాక, హామీలు నెరవేర్చలేక, ప్రజా సమస్యలకు సమాధానం చెప్పలేక ప్రతిపక్షంపై కక్ష తీర్చుకోవడమే కాంగ్రెస్ ఏకైక అజెండా అయ్యింది. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు, వరుస కుంభకోణం నుంచి దృష్టి మళ్లించేందుకు సిట్ పేరుతో నోటీసులు జారీ చేయడం రేవంత్ రెడ్డి చిల్లర, చౌకబారు రాజకీయాలకు పరాకాష్ట. ఇలాంటి రాజకీయ వేధింపులతో మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందవచ్చని భావించడం రేవంత్ రెడ్డి రాజకీయ దివాలా కోరుతనానికి నిదర్శనం. చరిత్రను సృష్టించినవాడు కేసీఆర్ అయితే, ఆ చరిత్రను మలినం చేయాలని చూస్తున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డి. సిట్ అంటే సిట్ కాదు. ఇది సిట్ సీఎం ఇన్‌స్ట్రక్షన్ టీమ్ విదేశాల్లో ఉన్న సీఎం ఫోన్ చేసి ఏది చెబితే ఇక్కడ అది పాటిస్తున్నారు పోలీసులు. సిట్ స్వతంత్రంగా పని చేయడం లేదు, సీఎం కార్యాలయం నుండి వచ్చే ఆదేశాలకే పని చేస్తోంది. సిట్ అంటే సిట్ స్టాండ్ అంటే స్టాండ్. చట్టాన్ని ఉల్లంఘిస్తూ, రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారు. మీరు ఇచ్చిన నోటీసులు చట్టబద్ధం కావు మీరు అనుసరించిన విధానం రాజ్యాంగం బద్దం కాదు. అయినా సరే మాజీ ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా, బాధ్యతాయుతమైన భారత పౌరుడిగా కెసిఆర్ దర్యాప్తుకు సహకరిస్తున్నారు. అధికారం మదంతో సిట్ పేరిట నువ్వు చేస్తున్న డ్రామాలు నీ వికృత వైఖరికి, నీ పరిపాలనా చేతగానితనానికి నిదర్శనం. కేసీఆర్ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తున్నా పోలీసులు ఎందుకు అతి చేస్తున్నట్లు?. మా నాయకులు, కార్యకర్తలను ఎక్కడిక్కడ అరెస్టులు చేశారు, అదుపులోకి తీసుకున్నారు. గజ్వేల్ నుండి హైదరాబాద్ దాకా వేలాది మంది పోలీసులను మోహరించారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరిస్తున్నాం. రెండేళ్లుగా చేసింది లేదు, చెప్పుకునేందుకు ఏదీ లేదు అందుకే రేవంత్ రెడ్డి..సిట్టూ.. లట్టు.. పొట్టు అంటూ టైం పాస్ చేస్తున్నడు. దర్యాప్తు పేరు చెప్పి ముందే తీర్పు రాయడం కాంగ్రెస్ రాజకీయ సంస్కృతి.

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం ప్రశ్నించాలి. కానీ కాంగ్రెస్ పాలనలో ప్రశ్నిస్తే నోటీసులు, మాట్లాడితే అరెస్టులు. ఇది కాంగ్రెస్ న్యూ డెమోక్రసీ మోడల్ రైతుల కష్టాలు పట్టవు, యువతకు ఉద్యోగాలు ఇవ్వరు, అవ్వా తాతలకు పింఛన్లు పెంచరు. ఆరు గ్యారెంటీల అమలు చేయరు కానీ ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తున్నారు. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ తన భయాన్ని బహిరంగంగా ప్రకటించింది. భయపడే ప్రభుత్వాలే ప్రతిపక్షాన్ని టార్గెట్ చేస్తాయి. చరిత్ర సృష్టించిన నాయకుడిని, కేసులు పెట్టి చిన్నబుచ్చగలమని అనుకోవడం కాంగ్రెస్ భ్రమ. చరిత్రను చెరిపేయలేరు. ప్రజల గుండెల్లో ఉన్న కేసీఆర్ పేరును తుడిచేయలేరు అని పేర్కొన్నారు.

# పదోతరగతితో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం.. వేల ఖాళీలు.. చివరి తేదీ ఎప్పుడంటే

రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్(==దీ) వివిధ కేటగిరీల్లో 32,000 కు పైగా ఉన్న ఖాళీలను భర్తీ చేయనుంది. ఇందుకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసింది. అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రకటించింది. అప్లికేషన్స్ జనవరి 23, 2025 నుంచే ప్రారంభమవగా.. అప్లికేషన్ లాస్ట్ డేట్ ఫిబ్రవరి 24. మొత్తం 32,438 పోస్టులు ఉండగా.. అభ్యర్థులు ==దీ ప్రాంతీయ వెబ్‌సైట్స్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే వీటికి గల అర్హత ప్రమాణాలు ఏంటి, ముఖ్యమైన తేదీలు, దరఖాస్తు ప్రక్రియ వంటి వివరాలను ఇక్కడ చూద్దాం.




### అర్హత

ఈ పోస్టులకు దరఖాస్తు చేయడానికి అభ్యర్థి తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణత లేదా ITI లేదా తత్సమానం లేదా చీజఝ మంజూరు చేసిన నేషనల్ అప్రెంటిస్‌షిప్ సర్టిఫికెట్ (NAC) ఆన్‌లైన్ దరఖాస్తును సమర్పించాలి. ఈ పోస్టులకు అప్లై చేయాలనుకునే అభ్యర్థుల వయస్సు 18 నుంచి 36 సంవత్సరాల మధ్య ఉండాలి. రిజర్వ్ కేటగిరీకి చెందిన అభ్యర్థులకు వయో సడలింపు ఉంటుంది.

### ఎంపిక ప్రమాణాలు

కంప్యూటర్ ఆధారిత పరీక్షలు, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్‌లు, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామ్స్‌లో వారి పనితీరు ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది.

### దరఖాస్తు రుసుము


జనరల్ కేటగిరీ అభ్యర్థులకు దరఖాస్తు రుసుం రూ. 500, SC, ST, Ex-Serviceman, PWBD, మహిళలు, లింగమార్పిడి, మైనారిటీ లేదా ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు ఈ రుసుము రూ. 250.

### డాక్యుమెంట్ వెరిఫికేషన్

మొదట ఆన్‌లైన్ పరీక్ష స్టేజ్ 1 - జదీ 1 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) ఉంటుంది. ఇందులో ఉత్తీర్ణులైన వారికి ఆన్‌లైన్ పరీక్ష స్టేజ్ 2 - జదీ 2 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) నిర్వహిస్తారు. ఇందులో అర్హత సాధించిన వారికి ఆయా పోస్టులను బట్టి టైపింగ్ టెస్ట్ (స్కిల్ టెస్ట్)/ఆప్టిట్యూడ్ టెస్ట్ నిర్వహిస్తారు. ఈ టెస్టుల్లో పాసైన వారికి తర్వాత దశలో డాక్యుమెంట్ వెరిఫికేషన్ చేస్తారు. చివరకు వైద్య పరీక్షలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

### ఎలా దరఖాస్తు చేయాలి?

- RRB అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి.
- CEN నంబర్ 8/2024 ప్రకటన సంఖ్యను పరిశీలించాలి
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుపై క్లిక్ చేయండి
- వ్యక్తిగత మొబైల్ నంబర్, మీ ఇమెయిల్ ఐడీని అందించడం ద్వారా మిమ్మల్ని మీరు నమోదు చేసుకోండి.
- దరఖాస్తు ఫారమ్‌ను పూరించాలి. ఇందుకు అవసరమైన పేపర్లను అప్‌లోడ్ చేయండి, దరఖాస్తు రుసుం చెల్లించి సమర్పించాలి.
- తీసుకున్న ప్రింటవుట్‌ను పరీక్ష తేదీ వరకు భద్రపరుచుకోవాలి.
- ముఖ్యమైన తేదీలు.. ఈవెంట్స్ తేదీలు
- దరఖాస్తుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభ తేదీ: జనవరి 23, 2025
- దరఖాస్తుల ఆన్‌లైన్ సమర్పణకు చివరి తేదీ: ఫిబ్రవరి 22, 2025
- ముగింపు తేదీ తర్వాత దరఖాస్తు రుసుము చెల్లింపు తేదీ: ఫిబ్రవరి 22, 2025
- అప్లికేషన్‌లో సవరణల కోసం: ఫిబ్రవరి 23 నుంచి 24 వరకు..



# అవసరాన్ని బట్టి ఆహారం!

వయసు పెరుగుతున్న కొద్దీ ఆడవాళ్ల పోషక అవసరాలు మారుతూ ఉంటాయి. ఎందుకంటే.. వయసుతోపాటే వారి హార్మోన్లలో ఎన్నో మార్పులు వస్తుంటాయి. కండరాలు క్షీణించడం, ఎముకలు బలహీనంగా మారిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ క్రమంలో.. 20లో ఆరోగ్యానికి హామీ ఇచ్చిన ఆహార పదార్థాలే.. 50లో అనారోగ్యాన్ని కలిగిస్తాయి. కాబట్టి, ఆడవాళ్లు తమ వయసును, అవసరాన్ని బట్టి ఆహారాన్ని తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

మెనోపాజ్ తర్వాత.. ఈస్ట్రోజెన్ పూర్తిగా తగ్గిపోతుంది. ఇది ఎముకలు, కండరాలు, మెదడు, కాలేయంతోపాటు రక్త నాళాలలో తీవ్రమైన మార్పులకు కారణం అవుతుంది. కండరాలు, ఎముకల బలం క్షీణించడం మొదలవుతుంది. పొట్ట దగ్గర కొవ్వు పేరుకుపోవడం, కార్డియోమెటబాలిక్ వంటి ప్రమాదాలు మొదలవుతాయి. ఇలాంటి సమయంలో నాణ్యమైన ప్రొటీన్‌తోపాటు ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. రక్తంలో చక్కెర, బరువు పెరగడాన్ని నియంత్రించే పదార్థాలకు డైట్‌లో స్థానం కల్పించాలి. కార్బోహైడ్రేట్లు, ప్రాసెస్ చేసిన ఆహారానికి దూరంగా ఉండాలి.

నెలసరి సమయంలో రక్తం కోల్పోవడం, ఐరన్‌లోపం సర్వసాధారణం. దాంతో, ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారంతోపాటు సప్లిమెంట్లనూ తీసుకుంటారు. రుతుస్రావం ఆగిపోయిన తర్వాత మహిళల్లో ఐరన్ అవసరాలు తగ్గుతాయి. అయినప్పటికీ ఐరన్ ఎక్కువగా తీసుకుంటున్నట్లయితే.. శరీరంలో పేరుకుపోయే ఐరన్.. ఆక్సీకరణ ఒత్తిడిని పెంచుతుంది. ఇన్సులిన్ నిరోధకత, కాలేయంపై ఒత్తిడితోపాటు హృదయ సంబంధ వ్యాధులకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు.

'ఆరోగ్యకరమైన ఆహారం' అనేది.. మహిళల జీవితంలోని దశలను బట్టి మారుతుంది. యుక్త వయసు నుంచి మొదలుపెడితే, మెనోపాజ్ దశ వరకూ.. ఒక్కో దశలో ఒక్కోరకమైన ఆహారం అవసరం పడుతుంది. 20 ఏళ్లప్పుడు అమ్మాయిల్లో ఈస్ట్రోజెన్ పెరుగుదల వేగంగా జరుగుతుంది. తుంటి చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. రుతుక్రమంలో రక్తం కోల్పోవడంతోపాటు ఎముకల నిర్మాణం కూడా చురుకుగా సాగుతుంది. కాబట్టి, ఈ వయసులో ఆడవాళ్లకు ఐరన్, క్యాల్షియం, ఎనర్జీ అవసరాలు ఎక్కువగా ఉంటాయి.

30 ఏళ్లు, గర్భధారణ సమయంలో మహిళల శరీర అవసరాలు వేరుగా ఉంటాయి. గర్భిణుల్లో పిండానికి పోషకాలు బదిలీ అవుతుంటాయి. కాబట్టి, వీరికి అధిక పోషకాలు కలిగిన ఆహారం అందించాల్సి ఉంటుంది. ఇక బాలింతగా ఉన్నప్పుడు, చిన్నారులకు చనుబాలు పట్టేటప్పుడు ప్రొటీన్, ఐరన్, అయోడిన్, ఫోలేట్, క్యాల్షియం అవసరాలు గణనీయంగా పెరుగుతాయి.

40 ఏళ్లప్పుడు పెరిమెనోపాజ్ దశలోకి ప్రవేశిస్తారు. ఈ సమయంలో ఈస్ట్రోజెన్ స్థాయులు తీవ్రమైన హెచ్చుతగ్గులకు గురవుతాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీ, కొవ్వు నిల్వ ఉండటం, మానసిక స్థితిలో మార్పులు, నిద్రలేమి సమస్యలు చుట్టుముడతాయి. ఇలాంటప్పుడు జీర్ణక్రియ, గుండె ఆరోగ్యానికి హామీనిచ్చేలా.. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని సిఫారసు చేస్తున్నారు.

# పైలట్ కల నెరవేర్చుకోవచ్చు!



ఆకాశంలో విమానం చూడగానే అందులో మరీ ముఖ్యంగా మేఘాల మధ్య ప్రయాణించాలని చిన్న పిల్లలు అనుకుంటారు. వారిలో కొందరికి పైలట్‌గా మారి, ఆ విమానాన్ని తామే నడిపితే అన్న ఆలోచన కూడా రావచ్చు. అయితే ఈ రోజు ఆ కలను నిజం చేసుకోవచ్చు. కొద్ది వారాల క్రితం ఇండిగో సంక్షోభం తరవాత పైలట్లకు ఉన్న డిమాండ్ చాలా మందికి అర్థమై ఉంటుంది. వేగంగా వృద్ధి చెందుతున్న భారత వైమానికి రంగం పైలట్లకు అవకాశం కల్పిస్తోంది. అపురూపమైన ఈ కెరీర్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

పైలట్ కావాలనుకునే యువత టెన్త్ తరవాత సైన్స్ స్ట్రీమ్ అందునా ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ వైపు మొగ్గుచూపాలి. ఏవియేషన్‌కు ఈ సబ్జెక్టులే వెన్నెముక. పైలట్ శిక్షణ పొందేందుకు ఈ రెండు సబ్జెక్టుల్లో పట్టు తప్పనిసరి. పైలట్ కావాలని కలలుకనే వారికి దేహదారుఢ్యం, క్రమశిక్షణ, మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఉండాలి. వైద్యపరంగానూ ఫిట్‌నెస్ అవసరం. డీజీసీఏ నిర్దేశించిన మెడికల్ పరీక్షలను క్లియర్ చేయాలి. స్పష్టమైన కంటిచూపు, అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండటం చాలా అవసరం.

పైలట్ అయ్యేందుకు ముందుగా ఫిజిక్స్, మేథ్స్‌తో ఇంటర్ లేదా తత్సమాన కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు డీజీసీఏ అనుమతించిన ఫ్లయింగ్ శిక్షణ సంస్థలో సభ్యులుగా చేరాలి. ఒకటి తరవాత మరొక దశలోకి అంటే స్టూడెంట్ పైలట్ లైసెన్స్(ఎసపీఎల్) నుంచి కమర్షియల్ పైలట్ లైసెన్స్(సీపీఎల్) వరకు థియరీ పరీక్షలు పాస్ కావాలి. నిర్దేశిత గంటల మేరకు గగనయానాన్ని పూర్తి చేయాలి. సీపీఎల్ సాధించిన విద్యార్థులు - పైలట్లుగా నిర్దేశిత ఎయిర్‌క్రాఫ్ట్ శిక్షణ పొందాలి. తదుపరి ఎయిర్‌లైన్స్‌లో కో-పైలట్లుగా నియమితులవుతారు. ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో బీటెక్ చేయగలిగితే ఈ రంగాన్ని ఎంచుకునే విద్యార్థులకు మేలు కలుగుతుంది. అకడమిక్‌గా గట్టి పునాది పడుతుంది. ప్రయోగశాలల్లో ప్రాక్టికల్‌గా అర్థమవుతుంది. ఐఐటీ, ఎన్ఐటీ సహా గీతమ్ వంటి డీమ్డ్ యూనివర్సిటీలో ఈ కోర్సు చదివితే ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ కూడా లభిస్తుంది. పైలట్ కాబోయే వారికి ఈ కోర్సు టెక్నికల్ ఎడ్జ్‌ను అందిస్తుంది. ఎయిర్‌క్రాఫ్టుకు సంబంధించిన వ్యవహారాలు తెలుస్తాయి. సేఫ్టీ, క్వాలిటీ కూడా అర్థమవుతుంది. ఎయిర్‌క్రాఫ్టులకు సంబంధించి పటిష్టమైన సాంకేతిక అవగాహన ఉంటుందని భావించే ఎయిర్‌లైన్స్ సంస్థలు కూడా ఈ ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణులను తీసుకునేందుకు ఉత్సుకతను కనబరుస్తున్నాయి.

ఏరోస్పేస్ విద్యార్థులు బలమైన పైలట్లుగా రూపొందుతారు. ఎందుకంటే, ఎయిర్‌క్రాఫ్ట్ వ్యవస్థలు, పనితీరుపై వారికి మంచి అవగాహన ఉంటుంది. డీజీసీఏ థియరీ పరీక్షలకు ఉద్దేశించి బలమైన పునాది పడుతుంది. ఎయిర్‌లైన్ శిక్షణ, టైప్ రేటింగ్‌కు సంబంధించి అత్యున్నత విశ్వాసం కలిగి ఉండొచ్చు. పైలట్ కాదనుకుంటే ఇంకొన్ని అవకాశాలు - ఏవియేషన్, డిఫెన్స్, డ్రోన్లు, స్పేస్ రీసెర్చ్‌లోకి వెళ్లవచ్చు. తద్వారా కెరీర్‌లో ఫ్లెక్సిబిలిటీ అలాగే సుదీర్ఘకాలిక ఉద్యోగ భద్రతకు అవకాశం కూడా కలుగుతుంది.

కొత్తగా అల్ హింద్ ఎయిర్, ఫ్లై ఎక్స్‌ప్రెస్ సంస్థలు ఈ ఏడాదిలోనే సర్వీసులు ఆరంభించేందుకు పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్(ఎన్ఓసీ) పొందాయి. ఉత్తరప్రదేశ్‌కు చెందిన శంక్ ఎయిర్ ఇప్పటికే అనుమతులు సాధించింది. ఉత్తర భారతంలోని విమానయాన సౌకర్యం అందుబాటులో లేని ప్రాంతాలకు ఇది విస్తరించే యోచననలో ఉన్నట్టు సమాచారం.

వైమానిక రంగాన్ని మరింతగా విస్తరించే యత్నంలో భారత ప్రభుత్వం ఉంది. 2030 నాటికి ఏటా ముప్పయ్ లక్షల మంది ప్రయాణికులతో ప్రపంచంలోనే మూడో పెద్ద ఏవియేషన్ మార్కెట్‌గా అవతరించనుందని ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్(ఐఏటీఏ) అంచనా వేస్తోంది. అందుకు తగ్గట్టు వేల సంఖ్యలో పైలట్లు మన దేశానికే అవసరమవుతారని నిపుణులు చెబుతున్నారు.

పెద్ద కలలు కనడమే కాదు, క్రమశిక్షణకు తోడు సంబంధిత సరైన చదువులు, ప్రాక్టికల్ శిక్షణ పొందిన యువతకు ఈ రంగం సదా ఆహ్వానం పలుకుతోందని చెప్పవచ్చు.

### పైలట్ శిక్షణ సంస్థలు కొన్ని

- చైమ్స్ ఏవియేషన్ అకామీ, మధ్యప్రదేశ్
- రెడ్‌బర్డ్ ఫ్లయిట్ ట్రైనింగ్ అకాడమీ, బెంగళూరు
- దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ఫ్లయింగ్ ట్రైనింగ్ స్కూళ్ళు
- నేషనల్ ఫ్లయింగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్ఎఫ్‌టీఐ), గోండియా, మహారాష్ట్ర
- ఇందిరాగాంధీ రాష్ట్రీయ ఉడాన్ అకాడమీ(ఐజీఆర్ఏయూ), ఫర్సత్‌గంజ్ ఎయిర్‌ఫీల్డ్, అమేథి, యూపీ

# సెమీస్‌కు యువ భారత్

## సూపర్ సిక్స్ మ్యాచ్‌లో పాక్‌పై జయభేరి




బులవాయొ : ఐసీసీ అండర్-19 వన్డే ప్రపంచకప్‌లో యువ భారత జట్టు సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లింది. సూపర్ సిక్స్ గ్రూప్-డీలో భాగంగా ఆదివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్.. 58 పరుగుల తేడాతో చిరకాల ప్రత్యర్థిని చిత్తుచేసి ఇటీవల ఆసియా కప్ ఫైనల్‌లో ఆ జట్టు చేతిలో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకుంది. బౌలింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై బ్యాట్‌తో మోస్తరు స్కోరు చేసినప్పటికీ బంతితో దాయాదిని మట్టికరిపించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత అండర్ -19 జట్టు.. 49.5 ఓవర్లలో 252 పరుగులకే ఆలౌట్ అయింది. పాక్ బౌలర్లు కట్టడిచేసినా వేదాంత్ త్రివేది (98 బంతుల్లో 68, 2 ఫోర్లు, 1 సిక్స్), కన్షిక్ చౌహాన్ (35) భారత్‌ను ఆదుకున్నారు. ఛేదనలో పాకిస్థాన్.. లక్ష్యాన్ని 33.3 ఓవర్లలోనే ఛేదిస్తేనే సెమీస్‌కు అర్హత సాధించే అవకాశం ఉండగా భారత బౌలర్లు కట్టడిచేయడంతో ఆ జట్టు సెమీస్ ఛాన్స్‌తో పాటు మ్యాచ్‌నూ కోల్పోయింది. 31 ఓవర్లకు 151/3గా ఉన్న పాక్.. ఆ తర్వాత 40 పరుగులకే కుప్పకూలి (46.2 ఓవర్లలో 194 రన్స్‌కు ఆలౌట్) ఓటమిని మూటగట్టుకుంది. ఖిలాన్ పటేల్ (3/35), అయూశ్ మాత్రె (3/21) మెరిశారు. సెమీస్‌లో భారత్.. అఫ్ఘానిస్థాన్‌తో ఆడనుండగా ఇంగ్లండ్, ఆస్ట్రేలియాతో తలపడుతుంది.




# భారత్‌తో మ్యాచ్ ఆడం

## తేల్చి చెప్పిన పాక్

కరాచీ : బంగ్లాదేశ్‌ను టీ20 ప్రపంచకప్ నుంచి బహిష్కరించినందుకు నిరసనగా టోర్నీ నుంచి బాయ్‌కాట్ చేస్తామని బెదిరింపులకు దిగిన పాకిస్థాన్.. అంత సాహసం చేయనప్పటికీ ఐసీసీకి మాత్రం ఝలక్ ఇచ్చింది. గ్రూప్ దశలో భారత్‌తో ఫిబ్రవరి 15న జరగాల్సిన తమ మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్టు తెలిపింది. ఈ మేరకు పాకిస్థాన్ ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో 'ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో ఆడేందుకు పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. కానీ ఈనెల 15న భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌కు మాత్రం మా జట్టు బరిలోకి దిగదు' అని పేర్కొంది. టోర్నీలో అత్యంత ఆకర్షణ ఉన్న మ్యాచ్‌ల్లో ఒకటైన దాయాదుల పోరు జరుగకపోవడం ఆర్థికపరంగా బ్రాడ్‌కాస్టర్లతో పాటు ఐసీసీకి భారీ ఎదురుదెబ్బే! అయితే గ్రూప్ దశలో టీమ్ఇండియాతో మ్యాచ్‌ను బహిష్కరించిన పాక్.. నాకౌట్ దశలో ఎదుర్కోవాల్సి వస్తే ఏం చేస్తుందన్నదానిపై మాత్రం స్పష్టత లేదు. పాక్ గనుక ఇదే నిర్ణయంపై కట్టుబడి ఉంటే భారత్.. కొలంబో వెళ్లాల్సిన అవసరం ఉండకపోగా అదనంగా మ్యాచ్ ఆడకుండానే పాయింట్లు కూడా జమ అవుతాయి.

# దేవికకు టైటిల్..

## థాయ్‌లాండ్ మాస్టర్స్ కైవసం



బ్యాంకాక్ : యువ భారత షట్లర్ దేవిక షగ్ బీడబ్ల్యూఎఫ్ థాయ్‌లాండ్ మాస్టర్స్ 300 టోర్నీలో సంచలన ప్రదర్శనతో సత్తాచాటింది. ఈ 20 ఏండ్ల హర్యానా అమ్మాయి మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్‌లో దేవిక.. 21-8, 6-3తో మలేషియా షట్లర్ గోజిన్ వీపై గెలిచి తన కెరీర్‌లో తొలిసారి బీడబ్ల్యూఎఫ్ 300 టైటిల్‌ను గెలుచుకుంది. తద్వారా గతంలో ఈ ఘనత సాధించిన పీవీ సింధు, సైనా నెహ్వాల్ తర్వాత మూడో స్థానంలో నిలిచింది. తొలి గేమ్‌లోనే దేవిక జోరు ముందు తేలిపోయిన మలేషియా అమ్మాయి.. రెండే గేమ్ ఆరంభంలోనే గాయం కారణంగా ఆట నుంచి తప్పుకుంది.

# ఢిల్లీదే మూడో స్థానం

వడోదర : మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో ఆఖరిదాకా ఉత్కంఠ రేపిన మూడో స్థానాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ దక్కించుకుంది. ఆదివారం ఇక్కడ యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ.. 5 వికెట్ల తేడాతో గెలిచి నాకౌట్‌కు అర్హత సాధించింది. స్వల్ప ఛేదనలో క్యాపిటల్స్ తడబడినా మధ్య ఓవర్లలో లారా వోల్వార్ట్ (47) ఆఖర్లో కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్ (18 బంతుల్లో 34లి, 5 ఫోర్లు) సంయమనంతో ఆడి ఆ జట్టును విజయతీరాలకు చేర్చారు. లక్ష్యాన్ని ఢిల్లీ 18.4 ఓవర్లలో పూర్తిచేసింది. మొదట బ్యాటింగ్ చేసిన యూపీ.. 20 ఓవర్లకు 122/8కే పరిమితమైంది. దీప్తి శర్మ (24) టాప్ స్కోరర్ కాగా ఆల్‌రౌండర్ శిఖా పాండే (23లి) ఫర్వాలేదనిపించింది. ఢిల్లీ విజయంతో వారియర్స్‌తో పాటు డిఫెండింగ్ చాంపియన్ ముంబై ఇండియన్స్ కూడా లీగ్ దశలోనే ఇంటిబాట పట్టాయి. మంగళవారం జరుగబోయే ఎలిమినేటర్‌లో ఢిల్లీ.. గుజరాత్‌ను ఢీకొననుంది.




# కింగ్ కార్లోస్.. తొలిసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ కైవసం

## ఫైనల్లో జొకోవిచ్‌పై అద్భుత విజయం... పిన్న వయసులో కెరీర్‌స్లామ్ పూర్తి






మెల్‌బోర్న్ : స్పెయిన్ నయాబుల్ కార్లోస్ అల్కరాజ్ కొత్త చరిత్ర లిఖించాడు. టెన్నిస్‌పై తనదైన ముద్రవేస్తూ సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో దుమ్మురేపాడు. కెరీర్‌లో తనను ఊరిస్తున్న ఆస్ట్రేలియన్ టైటిల్‌ను మొదటిసారి సగర్వంగా ముద్దాడాడు. ప్రియమైన ప్రత్యర్థి సెర్బియా టెన్నిస్ దిగ్గజం నోవాక్ జొకోవిచ్‌పై అద్భుత విజయం సాధించాడు. ఆదివారం కిక్కిరిసిన వేలాది మంది అభిమానుల సమక్షంలో జరిగిన టైటిల్ పోరులో అల్కరాజ్ 2-6, 6-2, 6-3, 7-5తో జొకోవిచ్‌ను మట్టికరిపించాడు. ఈ క్రమంలో పిన్న వయసు(22 ఏండ్ల 272 రోజులు)లో కెరీర్ స్లామ్ పూర్తి చేసుకున్న ప్లేయర్‌గా అల్కరాజ్ అరుదైన ఘనత సొంతం చేసుకున్నాడు. ఇప్పటి వరకు ఏడు గ్రాండ్‌స్లామ్ టోర్నీలు కైవసం చేసుకున్న అల్కరాజ్..మరోమారు జొకోవిచ్ రికార్డు టైటిల్స్‌పై నీళ్లు గుమ్మరించాడు. రికార్డు స్థాయిలో 10 సార్లు ఆస్ట్రేలియన్ ఓపెన్ గెలిచిన 38 ఏండ్ల జొకోవిచ్.. 25 టైటిల్ కోసం చకోర పక్షిలా ఎదురుచూస్తూనే ఉన్నాడు.

ఈసారైనా మార్గరెట్ కోర్టు(24) రికార్డును అధిగమిద్దామనుకున్న జొకో ఆశలను అల్కరాజ్ వమ్ముచేశాడు. మ్యాచ్ విషయానికొస్తే అల్కరాజ్, జొకోవిచ్ మధ్య తుది పోరు అభిమానులను అలరించింది. ఓపెన్ ఎరాలో తనదైన ముద్రవేసిన అనుభవజ్ఞుడైన జొకోవిచ్ ఓవైపు అయితే మరోమారు 22 ఏండ్ల వయసులో సంచనాలు సృష్టిస్తున్న కార్లోస్ మరోవైపు సై అంటే సై అన్నట్లు పోటీపడ్డారు. సెమీఫైనల్లో ఇటలీ యువ సంచలనం జానిక్ సిన్నర్ ఓడించిన జోష్‌లో ఫైనల్లోకి అడుగుపెట్టిన జొకో..అదే ఊపులో తొలి సెట్‌ను 6-2తో కైవసం చేసుకున్నాడు. అల్కరాజ్ కోర్టులో కుదురుకోకముందే తనదైన శైలిలో తొలి సెట్ గెలిచి శుభారంభం చేశాడు. అయితే ఎప్పటిలాగే ప్రత్యర్థికి తొలి సెట్ కోల్పోయి అద్భుతంగా పుంజుకునే అల్కరాజ్ వరుసగా మూడు సెట్లలో జొకోవిచ్‌కు దీటైన పోటీనిస్తూ ముందుకు సాగాడు. మ్యాచ్‌లో టాప్‌సీడ్ అల్కరాజ్ 9 ఏస్‌లు సంధిస్తే..జొకోవిచ్ నాల్గింటికి పరిమితమయ్యాడు.

16 బ్రేక్ పాయింట్లలో అల్కరాజ్ ఐదింటిని కైవసం చేసుకుంటే జొకో ఆరింటిలో రెండింటితో సరిపెట్టుకున్నాడు. సెట్ సెట్‌కు తన ఆధిక్యాన్ని పెంచుకుంటూ పోయిన అల్కరాజ్ 21 గేములు గెలిస్తే..జొకో 16 ఖాతాలో వేసుకున్నాడు. తొలి సెట్‌ను అలవోకగా దక్కించుకున్న జొకోవిచ్ రెండో సెట్ నుంచి పట్టుతప్పాడు. రెండో సెట్‌లో 1-1తో ఉన్న సమయంలో జొకో కొట్టిన షాట్లు అల్కరాజ్‌ను అడ్డుకోలేకపోయాయి. ఇదే అదనుగా ఐదింటిలో నాలుగు కైవసం చేసుకుని పోటీలోకి వచ్చాడు. మూడో సెట్ నుంచి అల్కరాజ్ మళ్లీ వెనుదిరిగి చూసుకోలేదు. అదే జోష్‌తో 6-3తో మూడో సెట్ గెలిచిన ఈ యువ సంచలనం..నాలుగో సెట్‌లో ఫోర్‌హ్యాండ్, బ్యాక్‌హ్యాండ్ షాట్లతో జొకోను కట్టడి చేయడంలో సఫలమయ్యాడు. ఏకాగ్రత కోల్పోకుండా జొకోపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తూ వరుసగా మూడో సెట్ గెలిచిన అల్కరాజ్ ఒక్కసారిగా కోర్టులో తనదైన శైలిలో పడుకుని అద్భుత విజయాన్ని ఆస్వాదించాడు. స్టాండ్స్‌లో ఉన్న తన అభిమాన ఆటగాడు రఫెల్ నాదల్‌కు అభివాదం చేస్తూ కోచింగ్ బృందంతో కలిసి అల్కరాజ్ గెలుపు సంబురాలు చేసుకున్నాడు.

# సింగీతం 61వ సినిమా.. రాజమౌళి ఏమన్నారో తెలుసా?



లెజెండరీ సింగీతం శ్రీనివాసరావు గురించి పరిచయం అవసరం లేదు. నేడు పాన్ ఇండియన్ డైరెక్టర్లు అని చెప్పుకునే చాలా మందికి ఆయన ఒక స్ఫూర్తి. టాకీ యుగంలో కూడా మూకీ తీసి మెప్పించిన గ్రేట్ డైరెక్టర్. మాటల్లేకుండా సినిమా తీసి, అందులో కామెడీ ఎమోషన్స్ పండించిన ఘనాపాటి. కమల్ హాసన్ -పుష్పక విమానం- సినిమాతో దీనిని సాధ్యం చేసి చూపించినది సింగీతం. అంతగా సాంకేతికత లేని రోజుల్లోనే -అపూర్వ సహోదరులు- సినిమా తీసారు. ఆ సినిమాలో కమల్ ద్విపాత్రాభినయం, కథానాయకుడిని మరుగుజ్జుగా చూపించి తనలోని టెక్నిక్ ని ప్రపంచానికి ఆవిష్కరించారు. మైఖేల్ మదన కామ రాజు పేరుతో కమల్ హాసన్ ని నాలుగు పాత్రల్లో చూపించిన ఘనత కూడా ఆయనకే చెందుతుంది. ఆదిత్య 369 లాంటి టైమ్ ట్రావెల్ సినిమాని తెరకెక్కించి ఔరా! అనిపించారు. తెలుగు తెరపై తొలి టైమ్ ట్రావెల్ సినిమా ఇది. ఎస్బీకే కెరీర్ బెస్ట్ చిత్రాలలో ఇది ఒకటిగా నిలిచింది. ఆ తర్వాత ఎస్బీకేతోనే భైరవద్వీపం లాంటి జానపద కథను ఎంచుకుని చేసిన ఫాంటసీ ప్రయోగం గురించి చెప్పాల్సిన పని లేదు. అందమైన చందమామ కథను రాసుకుని అద్భుతంగా తెరపై చెప్పగల మేధావి ఆయన. సింగీతం దర్శకత్వం వహించిన క్లాసిక్స్ అన్నిటినీ కాలంతో సంబంధం లేకుండా ఎప్పుడూ చూసినా ఫ్రెష్ గా అనిపిస్తాయి. అలాంటి ప్రయోగాత్మక కథల్ని, టైమ్ లెస్ మాస్టర్ పీస్ సినిమాలను ఎంచుకుని దర్శకుడిగా గొప్ప అభిరుచిని ప్రదర్శించారు. అందుకే భారతీయ సినిమా లెజెండరీ దర్శకులలో ఒకరిగా ఆయన పేరు సుస్థిరమైంది. అయితే ఇప్పుడు దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి తనలో స్ఫూర్తిని నింపిన గొప్ప దర్శకుడిగా సింగీతం పేరును ప్రస్థావించడం ఆయన రేంజుకు సింబాలిక్. నేటి తరంలో అద్భుతమైన విజువల్ వండర్స్ ని తెరకెక్కిస్తూ, సాంకేతికంగా మరో లెవల్ అంటే ఏమిటో చూపించిన దిగ్గజ దర్శకుడిగా ఎస్.ఎస్.రాజమౌళి పేరు మార్మోగుతోంది. భారతదేశంలోని గొప్ప పాన్ ఇండియన్ దర్శకులలో అతడు నంబర్ వన్ స్థానంలో ఉన్నారు. అంత గొప్ప దర్శకుడు స్వయంగా తనకు సింగీతం శ్రీనివాసరావు స్ఫూర్తి నిచ్చారని చెప్పడం అతిశయోక్తిగా లేదు. నిజానికి రాజమౌళి లాంటి దర్శకులకు సాంకేతికంగా స్ఫూర్తిని నింపేంత గొప్ప చరిత్ర సింగీతానికి ఉంది. రాజమౌళి తన సినిమాల్లో చేసే విజువల్ వండర్స్, వినూత్నమైన ప్రయోగాలు అప్పట్లోనే సింగీతం చేసి చూపించారు. ఇప్పుడు సింగీతం శ్రీనివాసరావు తన కెరీర్ 61వ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. ఌా=61 వర్కింగ్ టైటిల్. ఇది చాలా ప్రత్యేకమైన ప్రాజెక్ట్. వైజయంతి మూవీస్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. కల్కి 2898-ూణ లాంటి భారీ విజయాన్ని అందించిన నాగ్ అశ్విన్ ఈ సినిమాను నిర్మించడం ఆసక్తిని కలిగిస్తోంది. నాగ్ అశ్విన్ కూడా సింగీతంకి పెద్ద అభిమాని. వయసు ఒక నంబర్ మాత్రమే.. మనసుండాలే కానీ..! 90 ఏళు దాటినా మళ్ళీ మెగా ఫోన్ పట్టుకుని కెమెరా వెనక్కి రావడం అనేది సినిమాపై సింగీతంకి ఉన్న అపారమైన ప్రేమను చూపిస్తుంది. అందుకే రాజమౌళి అంతగా ఎగ్జైట్ అయ్యారు. జక్కన్న అభినందనలు తెలపడంతో ఇప్పుడు ఈ కొత్త సినిమాపై అంచనాలు రెట్టింపయ్యాయి. లెజెండరీ సింగీతం మళ్ళీ తన మ్యాజిక్ రిపీట్ చేస్తారని ఆశిద్దాం.

# ట్రెండీ అవుట్ ఫిట్‌లో మృణాల్ అందాలు..

టాలీవుడ్‌లో 'సీతారామం'తో ప్రతి ఇంటి అమ్మాయిగా పేరు తెచ్చుకున్న మృణాల్ ఠాకూర్, ఇప్పుడు తన గ్లామర్ , స్టైలిష్ లుక్స్‌తో సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. సంప్రదాయబద్ధమైన పాత్రల్లో ఎంతగా ఒదిగిపోతుందో, మోడ్రన్ బోల్డ్ లుక్స్‌లోనూ అంతే ధైర్యంగా తన బ్యూటీని ఎలివేట్ చేయగలగడం ఆమె ప్రత్యేకత. కేవలం నటనకే పరిమితం కాకుండా, ఫ్యాషన్ ఐకాన్‌గా మారుతూ యువతలో భారీ ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. భాషతో సంబంధం లేకుండా తన ప్రతిభతో నేడు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్న ఈ భామ, ఫ్యాన్స్ మనసుల్లో చెరగని ముద్ర వేస్తోంది. తాజాగా ఇన్స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్న ఫోటోల్లో మృణాల్ ఠాకూర్ సరికొత్త స్టైలిష్ మేకోవర్‌తో కనిపిస్తోంది. ఈ పిక్స్‌లో ఆమె ధరించిన మోడ్రన్ అవుట్‌ఫిట్ ఆమె పర్సనాలిటీకి పర్ఫెక్ట్‌గా సరిపోయింది. కెమెరా కళ్లకు తన చూపులతో మంత్రముగ్ధులను చేస్తూ, ఆమె ఇచ్చిన కాన్ఫిడెంట్ ఫోజులు ఫ్యాషన్ ప్రియులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఆమె హెయిర్ స్టైల్, ఇయర్ రింగ్స్, సింపుల్ మేకప్ మరియు ఆ యాటిట్యూడ్ ఈ ఫోటోలకు ఒక వింటేజ్ క్లాసిక్ టచ్ ఇచ్చాయి. ఆధునికతను, క్లాస్‌ను మిక్స్ చేస్తూ మృణాల్ చేసిన ఈ ఫోటో షూట్ చూస్తుంటే, ఆమె కేవలం నటి మాత్రమే కాదు, ఒక పర్ఫెక్ట్ మోడల్ అని కూడా నిరూపిస్తోంది. కెరీర్ హిట్స్ , క్రేజీ ప్రాజెక్ట్స్ తో మృణాల్ కెరీర్ ప్రస్తుతం గోల్డెన్ ఫేజ్‌లో ఉంది. తెలుగులో 'సీతారామం', 'హాయ్ నాన్న' వంటి క్లాసిక్ సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న ఈమె, గత ఏడాది తెలుగులో సినిమా లేకపోయినా బాలీవుడ్ లో సన్ ఆఫ్ సర్దార్ 2 మూవీతో అలరించింది. 2023 లో వచ్చిన హాయ్ నాన్న సినిమా సక్సెస్ తరువాత వరుసగా ఆమె నుండి మూవీస్ వస్తాయి అని అనుకున్నారు. అనుకున్నట్టుగానే విజయదేవరకొండ సరసన 2024లో ఫామిలీ స్టార్ వండి మూవీ లో నటించారు.కానీ సినిమా అంతగా ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఇక తెలుగులో ఆమె సినిమా కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# కొణిదెల కుటుంబంలో డబుల్ ఆనందం..

రామ్ చరణ్ -- ఉపాసనలకు కవల పిల్లలు! మెగాస్టార్ చిరంజీవి కుటుంబంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఆయన తనయుడు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ -- కోడలు ఉపాసన కొణిదెల దంపతులకు కవల పిల్లలు జన్మించారు. ఒక పాప, ఒక బాబు పుట్టినట్టు చిరంజీవి స్వయంగా సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈ సందర్భంగా తల్లి ఉపాసనతో పాటు ఇద్దరు పిల్లలు పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని చిరంజీవి తెలిపారు. తమ కుటుంబంపై అభిమానులు, శ్రేయోభిలాషులు చూపించిన ప్రేమ, ఆశీర్వాదాలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వార్త బయటకు రావడంతో సినీ పరిశ్రమతో పాటు అభిమాన లోకంలో ఆనందం వెల్లువెత్తింది. కొణిదెల కుటుంబానికి ఇది నిజంగా డబుల్ బ్లెస్సింగ్గా మారింది. రామ్ చరణ్ -- ఉపాసన దంపతుల కొత్త జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని అభిమానులు కోరుకుంటున్నారు





# గ్లామర్‌తో దివి ఫోజులు!

తెలుగు చిత్రసీమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి దివి వధ్యా. సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చి, తన కృషి, పట్టుదలతో గ్లామర్ ప్రపంచంలో నిలదొక్కుకున్న ఈ తెలుగమ్మాయి, సహజసిద్ధమైన అందానికి నిలువుటద్దంలా కనిపిస్తుంది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, విభిన్నమైన షోలు , వెబ్ సిరీస్‌లతో తన నటనను నిరూపించుకుంటోంది. చూడ్డానికి చాలా సైలెంట్‌గా కనిపించినా, కెమెరా ముందుకు వస్తే తన ఎక్స్‌ప్రెషన్స్‌తో మ్యాజిక్ చేయడం ఆమెకు వెన్నతో పెట్టిన విద్య. నేడు సోషల్ మీడియాలో అత్యధిక ఫాలోయింగ్ ఉన్న నటీమణులలో ఒకరిగా ఎదిగి, యువతకు ఇన్‌స్పిరేషన్‌గా నిలుస్తోంది. మహర్షి నుండి బిగ్ స్టార్ వరకు దివి ప్రయాణం టాలీవుడ్‌లో చాలా ఆసక్తికరంగా సాగింది. సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన 'మహర్షి' సినిమాలో ఒక చిన్న పాత్ర ద్వారా వెండితెరకు పరిచయమైన ఆమె, ఆ తర్వాత బిగ్ బాస్ సీజన్ 4లో కంటెస్టెంట్‌గా అడుగుపెట్టి రాత్రికి రాత్రే స్టార్‌డమ్ సంపాదించుకుంది. ఆ షోలో ఆమె చూపించిన పద్ధతి, నిజాయితీ ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్నాయి. బిగ్ బాస్ తర్వాత దివి వెనక్కి తిరిగి చూసుకోలేదు. పలు వెబ్ సిరీస్‌లు, మ్యూజిక్ ఆల్బమ్స్ మరియు 'క్యాబ్ స్టోరీస్' వంటి చిత్రాలతో బిజీగా మారింది. సినీ పెద్దలు ఆమె నటనను మెచ్చుకోవడం ఆమె కెరీర్‌కు పెద్ద బూస్ట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఆమె మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. మోడ్రన్ మేకోవర్‌లో మంత్రముగ్ధులను చేస్తున్న దివి తాజాగా దివి షేర్ చేసిన ఈ ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలు నెట్టింట సెగలు రేపుతున్నాయి. ఈ పిక్స్‌లో ఆమె ధరించిన అవుట్‌ఫిట్ ఆమె స్లిమ్ పర్సనాలిటీని మరింత ఆకర్షణీయంగా ఎలివేట్ చేస్తోంది. ముఖ్యంగా ఆ ఫోటోల్లోని వెలుతురు, ఆమె కళ్ళలోని తీక్షణత ఒక ప్రొఫెషనల్ మోడల్‌ను తలపిస్తున్నాయి. ట్రెండీ డ్రెస్సుల్లో కనిపిస్తూనే, తన సిగ్నేచర్ స్టైల్‌తో నెటిజన్లను కట్టిపడేస్తోంది. సంప్రదాయ చీరకట్టులో ఎంత ముద్దొస్తుందో, ఇలాంటి మోడ్రన్ వెస్టర్న్ లుక్స్‌లో కూడా అంతే స్టైలిష్‌గా కనిపిస్తూ 'గ్లామర్ క్వీన్' అనిపించుకుంటోంది. ఈ ఫోటో షూట్ చూసిన నెటిజన్లు ఆమె ఫోటోలను విపరీతంగా షేర్ చేస్తూ ట్రెండింగ్‌లో నిలుపుతున్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463